ChimataMusic.com
Patha Patala Parnasala

# కొండగాలి తిరిగింది.. గుండె ఊసులాడింది

చిత్రం: ఉయ్యాల-జంపాల (1965)

పాడినవారు: ఘంటసాల, సుశీల

సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు

గీత రచయిత: ఆరుద్ర

---

పల్లవి:

కొండగాలి తిరిగిందీ..

కొండగాలి తిరిగింది.. గుండె ఊసులాడింది

గోదావరి వరదలాగా కోరిక చెలరేగింది

ఆ ఆ.. ఆ అ ఆ ఆ

ChimataMusic.com

చరణం 1:

పుట్టమీద పాలపిట్ట పొంగిపోయి కులికిందీ

Patha Patala Parnasala

ఆ ఆ ఆ ఆ ఆ ఆ..ఆ ఆ ఆ ఆఆ

పుట్టమీద పాలపిట్ట పొంగిపోయి కులికిందీ

గట్టుమీద కన్నెలేడి గంతులేసి ఆడింది

ఆ ఆఆ ఆ ఆఆ ఆ

పట్టపగలు సిరివెన్నెల భరతనాట్యమాడింది

ఆ.. ఓఊ.. ఆ ఆ

పట్టపగలు సిరివెన్నెల భరతనాట్యమాడింది

పట్టరాని లేతవలపు పరవశించి పాడింది

కొండగాలి తిరిగింది.. గుండె ఊసులాడింది

గోదావరి వరదలాగా కోరిక చెలరేగింది

ఆ ఆ.. ఆ అ ఆ ఆ

చరణం 2:

మొగలిపూల వాసనలతో జగతి మురిసిపోయింది

మొగలిపూల వాసనలతో జగతి మురిసిపోయింది

నాగమల్లి పూలతో నల్లని జడ నవ్వింది

ఆ ఆ ఆ ఆ

పడుచుదనం అందానికి తాంబూలమిచ్చింది

ఆ ఆఆ ఆ ఆఆ ఆ.. ఆ ఆఆ ఆ ఆఆ ఆ

పడుచుదనం అందానికి తాంబూలమిచ్చింది

ప్రాప్తమున్న తీరానికి పడవ సాగిపోయింది

కొండగాలి తిరిగింది.. గుండె ఊసులాడింది

గోదావరి వరదలాగా కోరిక చెలరేగింది

ఆ ఆ.. ఆ అ ఆ ఆ

ChimataMusic.com
Patha Patala Parnasala